తాడేపల్లిగూడెం

• తాడేపల్లిగూడెం • తణుకు

వైకాపా నాయకులు క్షమాపణ చెప్పాలి

గణేష్‌నగర్(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: తిరుమల ప్రసాదాన్ని అపవిత్రం చేసిన వైకాపా నాయకులు ప్రజలకు క్షమాపణ చెప్పాలని కూటమి నాయకులు కోరారు. గణేష్‌నగర్‌లోని ఎమ్మెల్యే విడిది కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. అపచారం చేయడమే కాకుండా దాన్ని కప్పిపుచ్చేందుకు ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నాలు ప్రారంభించారని మండి పడ్డారు. శాసన మండలిలో పవిత్రమైన వెంకటేశ్వరస్వామి చిత్ర పటాన్ని అపవిత్రం చేస్తూ హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా ప్రవర్తించారని విమర్శించారు. కూటమి నాయకులు వెంకటలక్ష్మి, గొర్రెల శ్రీధర్, నరిశే సోమేశ్వరరావు, కిలపర్తి వెంకట్రావు, వర్తనపల్లి కాశీ, పుల్లా బాబి, పట్నాల రాంపండు, వాడపల్లి సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.

తాగునీరు అందడం లేదా? చెత్త తీయడం లేదా?

రేపు 'డయల్ యువర్ మున్సిపల్ కమిషనర్'

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: మీ ప్రాంతానికి తాగునీరు సక్రమంగా రావడం లేదా? పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా లేక ఇబ్బంది పడుతున్నారా? దోమల బెడద తీవ్రంగా ఉందా? విద్యుత్తు దీపాలు వెలగడం లేదా? పింఛన్లు, రేషన్‌కార్డులు, రహదారి సమస్యలున్నాయా..? మీ ఇబ్బందుల్ని మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు 'ఈనాడు - మీతోడు' ఆధ్వర్యంలో 'డయల్ యువర్ కమిషనర్' కార్యక్రమం నిర్వహిస్తోంది. మీరు చేయాల్సిందల్లా కింద పేర్కొన్న ఫోన్ నంబరుకు ఫోన్‌చేసి నేరుగా మున్సిపల్ కమిషనర్ ఏసుబాబుతో మాట్లాడి సమస్య తెలియజేయవచ్చు. మరెందుకు ఆలస్యం ఫోన్ తీసుకొని నంబరు కొట్టేయండి. సమస్య చెప్పేయండి.

తేదీ: 23.02.2026 సోమవారం
సమయం: ఉదయం 9.00 నుంచి 10.00 గంటల వరకు
ఫోన్ నంబరు: 08818-224188

మేమున్నాం.. మీకు తోడుగా..
10 AM to 1 PM

తాడేపల్లిగూడెం	99488 53114
తణుకు	85558 50851
తణుకు గ్రామీణం	63005 79402
అత్తిలి	91548 46774

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: ? సత్యనారాయణపేట నుంచి బ్రహ్మానందరెడ్డి మార్కెట్‌కు వెళ్లే రహదారిలో కల్వర్టు దిమ్మలు పగిలి రాకపోకలకు ఇబ్బంది ఉంది. **- ప్రకాష్, స్థానికుడు**

✔ కల్వర్టు దిమ్మలకు మరమ్మతులు చేయిస్తాం **- ఎం.ఏసుబాబు, పురపాలక కమిషనర్**

? మహాలక్ష్మి నగర్‌లో పందుల సంచారంతో పరిసరాలు కాలుష్యమవుతున్నాయి **- విజయ్, స్థానికుడు**

✔ పందుల సంచారం అరికట్టేలా చర్యలు చేపడతాం **- సోమేశ్వరరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్**

ప్రచారం ఎక్కువ.. ఆచరణ తక్కువ

అస్తవ్యస్తంగా సంపద కేంద్రాల నిర్వహణ

వ్యర్థాలకు నిప్పు పెట్టడంతో దట్టంగా కమ్మేసిన పొగ

ఇరగవరం, న్యూస్‌టుడే: గ్రామాల్లో చెత్త సంపద కేంద్రాల నిర్వహణ అస్తవ్యస్తంగా తయారైంది. పంచాయతీల్లో వనరులు, పారిశుద్ధ్య కార్మికుల కొరత వేధిస్తోంది. పరిశుభ్రతపై ప్రజల్లో ఆచరణ కొరవడటంతో పరిసరాలు దుర్గంధభరితంగా మారుతున్నాయి. దీనికి తోడు ఒక్కసారి వినియోగించి పడేసే ప్లాస్టిక్ కవర్ల వాడకం విపరీతంగా పెరగడంతో చెత్త శుద్ధి సమస్యకు తీవ్ర ప్రతిబంధకంగా తయారైంది.

పంచాయతీలకు కొత్త పాలక వర్గాలు ఏర్పడిన కొత్తలో పదవిలోకి వచ్చిన సర్పంచులు తొలుత చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలపై దృష్టి సారించినా, ప్రగతి లేకపోవడంతో మిన్నకుంటున్నారు. పంచాయతీ ఖర్చు చేస్తున్న దానికి వచ్చే ఆదాయానికి పొంతన లేకుండా పోయింది. దీంతో స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర ప్రచార ఆర్భాటమే తప్ప క్షేత్రస్థాయిలో మాత్రం తడిచెత్త, పొడి చెత్త వేర్వేరుగా ఉంచాలన్న ప్రాథమిక లక్ష్యం నెరవేరడం లేదు. చెత్త నుంచి సంపద సృష్టికి ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తేనే గాని గాడిన పడేలా లేదని పాలకులు చెబుతున్నారు.

15వ ఆర్థిక సంఘ నిధులున్నా..

ఆర్థిక సంఘ నిధులను 50శాతం మేర చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలకే వెచ్చిస్తే మిగిలిన తాగునీరు, డ్రైయిన్ల శుభ్రత, వీధి దీపాల నిర్వహణకు నిధులు సరిపోవడం లేదన్నది కార్యదర్శులు చెబుతున్నారు. జనాభాకు సరిపడా పారిశుద్ధ్య కార్మికులు లేరు.

రోజూ 45 టన్నుల చెత్త

నియోజకవర్గంలో 48 గ్రామాలుండగా, ఆయా గ్రామాల నుంచి రోజూ 40నుంచి 45 టన్నుల చెత్త వస్తోంది. వేల్పూరు, అత్తిలి, దువ్వ, రేలంగి తేతలి, మండపాక, ఇరగవరం గ్రామాల నుంచి చెత్త అధికంగా వస్తోంది. ఈ గ్రామాల్లో ఎక్కడా పూర్తి స్థాయిలో చెత్త నుంచి సంపద సృష్టి జరగడం లేదు. కొన్ని చోట్ల తడి, పొడి చెత్త గ్రేడింగ్ షెడ్లు ఏర్పాటు చేశారు. మిగిలిన చెత్తంతా ఊరు బయట రహదారి వెంబడి పడేసి నిప్పు పెడుతున్నారు. చెత్తలో 90శాతం ప్లాస్టిక్ కవర్లు ఉండటంతో పరిసరాలన్నీ దట్టమైన పొగ కమ్మేసి వాయు కాలుష్యంతో జనం ఉక్కిరి బిక్కిరవుతున్నారు.

కూటమి ప్రభుత్వంలో విద్య, వైద్యానికి పెద్దపీట

మందులు అందజేస్తున్న ఎమ్మెల్యే

వేల్పూరు (తణుకు గ్రామీణం), న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కార్పొరేట్ వైద్యాన్ని పేదలకు అందుబాటులోకి తెచ్చామని ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో విద్య, వైద్యానికి పెద్దపీట వేసినట్లు చెప్పారు. వేల్పూరులో విద్యానిధి ట్రస్ట్, మాజీ సర్పంచి పెనుమర్తి సోమ సూర్యచంద్రరావు సంయుక్తాధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. పెనుమర్తి సోమ సూర్య చంద్రరావు, వెంకటలక్ష్మి దంపతులు కొన్నేళ్లుగా వైద్య శిబిరాలు నిర్వహిస్తూ గ్రామీణ ప్రాంతాల్లోని పేద, దిగువ మధ్య తరగతి కుటుంబాలకు కార్పొరేటు వైద్యాన్ని అందుబాటులోకి తీసుకొచ్చినట్లు చెప్పారు. ఏలూరు ఆశ్రం ఆసుపత్రి ఆధ్వర్యంలో 8 విభాగాల వైద్యులు రోగులను పరీక్షించి ఉచితంగా మందులు అందజేయడం అభినందనీయమని తెలిపారు. ముఖ్యంగా క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించడం పట్ల ఆయన నిర్వాహకులను అభినందించారు. కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వేంకన్నకు ప్రత్యేక పూజలు

విశేష అలంకరణలో వరాల వేంకటేశ్వరుడు

అత్తిలిలో...

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: ఈడూరులోని వరాల వేంకన్న, అత్తిలి రైల్వేస్టేషన్‌కు వెళ్లే మార్గంలోని భూ సమేత వేంకటేశ్వరుడికి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. సుప్రభాత సేవలో భాగంగా వేకువ జామునే మంగళ వాయిద్యాలతో స్వామిని మేల్కొలిపి, ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అనంతరం వివిధ పుష్పాలు, తులసి మాలలతో, స్వర్ణాభరణాలతో స్వామిని శోభాయమానంగా అలంకరించారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు.

లక్ష్మీ గణపతికి... తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: ఏలూరు రోడ్డులోని వాసవీ కన్యకాపరమేశ్వరి పంచాయతన క్షేత్రంలో ఫల్గుణమాసం చవితి తిథి పురస్కరించుకొని లక్ష్మీ గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం విఘ్నేశ్వర పూజ, మహాన్యాసం, లక్ష్మీ గణపతి మూలవిరాట్‌కు పంచామృతాలతో అభిషేకం చేశారు. ఆర్యవైశ్య సంఘ కార్యదర్శి నున్న బాలత్రిపుర సుందరరావు, పేరూరి కాశయ్య, ఆలయ కార్యదర్శి ఆలపాటి సత్యనారాయణ, భక్తులు పాల్గొన్నారు.

పర్యావరణంపై అవగాహన అవసరం

ఎన్టీఆర్ కూడలి వద్ద కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ సిబ్బంది

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: పర్యావరణంపై ప్రజలందరికీ అవగాహన ఉండాలని తాడేపల్లిగూడెం మున్సిపల్ కమిషనర్ ఎం.ఏసుబాబు అన్నారు. శనివారం ఉదయం పట్టణంలోని ఎన్టీఆర్ కూడలి వద్ద మున్సిపల్ అధికారులు, సిబ్బంది స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని, ఇంటి నుంచి వచ్చే తడి, పొడి చెత్తను వేర్వేరుగా ఉంచి శానిటరీ సిబ్బందికి రోజూ అందజేయాలన్నారు. ప్లాస్టిక్‌కు బదులు కాగితం, జనపనార, వెదురు తదితర సహజ వనరులతో తయారైన వస్తువులు వినియోగించాలని పిలుపునిచ్చారు. పురపాలక సంఘ అధికారులు, సిబ్బంది, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

★ మున్సిపల్ కౌన్సిల్ హాల్లో శనివారం ఉదయం నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ తాడేపల్లిగూడెం కార్యక్రమంలో 5 నుంచి తొమ్మిదో తరగతి వరకు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులతో పర్యావరణంపై చర్చలు, పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఏర్పాటు చేశారు. స్వచ్ఛ ఆంధ్ర జిల్లా కో-ఆర్డినేటర్ రాహుల్ పాల్గొని విద్యార్థుల్లో పర్యావరణం, ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే అనర్థాల గురించి వారికి అవగాహన కల్పించారు.

పెదతాడేపల్లి, పెంటపాడు (తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: గ్రామాల్లో ప్రతి ఒక్కరూ పరిసరాలు శుభ్రంగా ఉంచుకుంటేనే ప్రజారోగ్యం మెరుగు పడుతుందని తాడేపల్లిగూడెం డీఎల్‌డీవో ఎం.ప్రభాకర్ తెలిపారు. మండలంలోని పెదతాడేపల్లి గ్రామంలో ఎంపీడీవో వి.చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పెంటపాడు మండల ఎంపీపీ కట్టుబోయిన వెంకటలక్ష్మి స్వచ్ఛ రథాలను ప్రారంభించారు.

బయోమెడికల్ వ్యర్థాల సేకరణ పరిశీలన

తణుకు, న్యూస్‌టుడే: ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులతోపాటు లేబొరేటరీల్లో ఉత్పత్తి అయ్యే బయో మెడికల్ వ్యర్థాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ సూచించారు. స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం తణుకు జిల్లా ఆసుపత్రిలో శానిటేషన్ సిబ్బందితో మాట్లాడి వ్యర్థాలను సేకరించే విధానం పరిశీలించారు. అనంతరం చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి పరిశుభ్రత ప్రమాణాలపై అడిగి తెలుసుకున్నారు. ప్రైవేటు ఆసుపత్రులు సైతం బయో మెడికల్ వ్యర్థాలను నిర్మూలించడానికి సహకరించాలని కోరారు. ఆసుపత్రి అభివృద్ధి సలహా మండలి సభ్యులు, వైద్యులు, సిబ్బందితోపాటు వివిధ శాఖల అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తడి చెత్త విడిగా ఇవ్వండి

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: ఇళ్లకు వచ్చే మున్సిపల్ సిబ్బందికి గృహస్థులు తడి చెత్తను విడిగా ఇవ్వాలని మున్సిపల్ కమిషనర్ పట్టణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. శనివారం పెదతాడేపల్లిలో భారతీయ విద్యాభవన్స్ ఎదురుగా ఉన్న వెంకట్ ఎకో ఫెర్టిలైజర్స్‌వారి వానపాముల ఎరువు తయారీ కేంద్రాన్ని మున్సిపల్ అధికారులు, సిబ్బంది సందర్శించారు. ఈ ఎరువు వాడకం వల్ల అధిక ఫలసాయం, నాణ్యమైన పంట, కలుషితం లేని సురక్షితమైన ఆహారం ప్రజలకు అందజేయొచ్చని, రైతుకు రసాయన ఎరువుల ఖర్చు గణనీయంగా తగ్గుతుందని నిర్వాహకులు తెలిపారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రకటన

మా క్లయింటు పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం మున్సిపాల్టీ, రామారావు పేట, ఫైర్‌స్టేషన్ దగ్గర కోకా వారి వీధి డో॥నెం॥ 2-4-10/7B కాపురస్తులు అమలకంఠ నారాయణరావు గారి కుమారుడు శ్రీనివాస్ నాకు యిచ్చిన సముజాయిషీపై యావన్మందికి తెలియజేయునది ఏమనగా.

నా క్లయింటు అమలకంఠ శ్రీనివాస్ S/o. నారాయణరావు పాస్‌పోర్టు నెం: K1694255 ది. 8-2-2026 తేదీ ఉదయం గం. 10.30 ని॥లకు మోటారు సైకిల్‌మీద తాడేపల్లిగూడెం నుండి తణుకు వెళ్తున్నపుడు పోయినది. సదరు విషయంపై పోలీసువార్కి రిపోర్టు చేసియున్నారు. సదరు పై తెలిపిన పాస్‌పోర్టు ఎవరికైనా దొరికిన యెడల మా క్లయింటు చిరునామాలో గానీ లేదా నాకు గానీ తెలియపర్చవలెను.

అమలకంఠ శ్రీనివాస్, సెల్: 63055 09127
సం/- **శిరిగినీడి విజయకృష్ణ,** అడ్వకేట్
తాడేపల్లిగూడెం, సెల్: 94401 11251

శ్రీ॥శే॥ ఆకాశపు అప్పల నరశింహమూర్తి గారు
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టైలర్స్ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు

18వ వర్ధంతి

మీరు మా నుండి భౌతికంగా దూరమై 18 సం॥రాలు గడిచినను మీ జ్ఞాపకాలు మా మదిలో ఎల్లప్పుడూ సదా చిరస్మరణీయం. మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ..

ఆకాశపు స్వామి, ఛైర్మన్, AP టైలర్స్ ఫెడరేషన్
మరియు **కుటుంబసభ్యులు**

వర్ధంతి: తాడేపల్లిగూడెం 9వ వార్డులోని స్వామి టైలర్ గారి ఇంటి వద్ద జరుపబడును.
(ఎప్పటివలె నిరుపేదలకి బట్టలు మరియు పండ్లు పంపిణి నిర్వహించబడును.)

విగ్రహం ప్రతిష్ఠించాలని పొర్లు దండాలు

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: అత్తిలి బస్టాండు కూడలిలో సుబ్బారాయుడి విగ్రహ ప్రతిష్ఠ అనుమతి కోరుతూ అత్తిలిలో హనుమాన్ శక్తి జాగరణ సమితి భక్తుల ఆధ్వర్యంలో 29 రోజులుగా నగర సంకీర్తన సేవలు నిర్వహించారు. శనివారం 30వ రోజు అత్తిలి సంతమార్కెట్ తూర్పు వీధి రామాలయం నుంచి అత్తిలి బస్టాండు కూడలి వరకు సుబ్బారాయుడి విగ్రహ ఏర్పాటులో అవరోధాలు తొలగిపోవాలంటూ పొర్లు దండాల యాత్ర చేశారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

కనకదుర్గమ్మకు పూజలు.. పెంటపాడు, న్యూస్‌టుడే: ఉమా మహేశ్వరంలో నూతనంగా నిర్మించిన దుర్గమ్మ అమ్మవారి ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు లలితా సహస్రనామ పారాయణం చేశారు.

అంజన్నకు సిందూరార్చన

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: ఎస్‌వీఆర్ కూడలిలోని సువర్చలా సహిత అభయాంజనేయస్వామి ఆలయంలో అర్చకుడు ఇరగవరపు గోపాలకృష్ణ ఆధ్వర్యంలో శనివారం ఉదయం స్వామికి సిందూర పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

హౌసింగ్‌బోర్డుకాలని (తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: హౌసింగ్‌బోర్డు కాలనీలోని విద్యుత్తు ఉపకేంద్రంలో వార్షిక మరమ్మతుల్లో భాగంగా ఆదివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరా నిలిపివేస్తున్నట్లు తూర్పు ప్రాంత విద్యుత్తు పంపిణీ సంస్థ కార్యనిర్వాహక ఇంజినీర్ కె.నరసింహమూర్తి తెలిపారు. ఇందులో భాగంగా విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలోని అన్ని ప్రాంతాలకు సరఫరా నిలుపుదల ఉంటుందన్నారు.

ది ఆర్యాపురం కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్
D.No.20-7-2/1, వల్లూరివారి వీధి, తణుకు బ్రాంచి, 08819-223144

ఋణగ్రహీత(లు) / హామీదారులు/ చట్టరీత్యా వారసులకు నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్‌చట్టం 2002 సెక్షన్ 13(2) కు లోబడి జారీ చేయబడిన నోటీసు.

ఋణగ్రహీత యొక్క చట్టరీత్యా వారసులు:
1) శ్రీమతి యల్లమిల్లి రామలక్ష్మి (లోన్ అప్లికేషన్‌లో ఉన్న ఫ్యామిలీ మెంబర్ సమాచారం మేరకు), W/o యల్లమిల్లి సుబ్బారావు, D.No.24-25-17, కొండాలమ్మ వీధి, సజ్జాపురం, తణుకు, ప॥గో॥ జిల్లా - 534211.
2) యల్లమిల్లి వీరబాబు (లోన్ అప్లికేషన్‌లో ఉన్న ఫ్యామిలీ మెంబర్ సమాచారం మేరకు), S/o యల్లమిల్లి సుబ్బారావు, D.No.24-25-17, కొండాలమ్మ వీధి, సజ్జాపురం, తణుకు, ప॥గో॥ జిల్లా - 534211
3) శ్రీ యల్లమిల్లి సత్తిపండు (లోన్ అప్లికేషన్‌లో ఉన్న ఫ్యామిలీ మెంబర్ సమాచారం మేరకు), S/o యల్లమిల్లి సుబ్బారావు, D.No.24-25-17, కొండాలమ్మ వీధి, సజ్జాపురం, తణుకు, ప॥గో॥ జిల్లా - 534211
4) శ్రీ యల్లమిల్లి కృష్ణ (లోన్ అప్లికేషన్‌లో ఉన్న ఫ్యామిలీ మెంబర్ సమాచారం మేరకు), S/o యల్లమిల్లి సుబ్బారావు, D.No.24-25-17, కొండాలమ్మ వీధి, సజ్జాపురం, తణుకు, ప॥గో॥ జిల్లా - 534211
ఋణగ్రహీత: శ్రీ యల్లమిల్లి సుబ్బారావు, S/o సత్యం, D.No.24-25-17, కొండాలమ్మ వీధి, సజ్జాపురం, తణుకు, W.G.Dt.-534211

డిమాండ్ నోటీస్ తేది: 16-05-2025 లోన్ పేరు మరియు అకౌంట్ నెం.Mort Loan A/c No.:116
చెల్లించవలసిన బకాయి మొత్తం: 30-04-2025 నాటికి చెల్లించవలసిన బకాయి 4,56,488/- (అక్షరాల నాలుగు లక్షల యాభై ఆరువేల నాలుగు వందల ఎనభై ఎనిమిది మాత్రమే) మరియు 1-5-2025 నుండి జమకూడు తదుపరి వడ్డీ + ఇతర ఖర్చులతో సహా కలిపి చెల్లించవలెను.

బ్యాంకునకు తనఖా ఉంచిన స్థిరాస్తి వివరాలు

రిజిస్టర్డ్ పార్టీషన్ డీడ్ డాక్యుమెంట్ నెం. 2479/2009, తేది: 13-08-2009 యొక్క EM శ్రీ యల్లమిల్లి సుబ్బారావు, తండ్రి సత్యం, పశ్చిమగోదావరి జిల్లా, తణుకు మండలం, తణుకు మునిసిపల్ కార్పొరేషన్, సజ్జాపురం సబ్ డివిజన్, సజ్జాపురం సబ్-రిజిస్ట్రీ, RS నెం. 11/3 పూర్తి విస్తీర్ణం 193 చ॥గ॥లు నందు పడమర వైపు 87 చ॥గ॥లు స్థలం RCC భవనంతో డోర్ నెం: 24-25-17 వాటికి హద్దులు: **తూర్పు:** Y.శివనాగన్న వాటా స్థలం మరియు ఇల్లు 41.70 అ॥లు; **దక్షిణం:** శ్రీ Y.సుబ్బారావుకు చెందిన టిన్ షీట్ షెడ్డు 25.60 అ॥లు; **పడమర:** ఉమ్మడి దారి 41.00 అ॥లు; **ఉత్తరం:** శ్రీ దానిరెడ్డి వెంకటరావుకు చెందిన భవనం 28.60 అ॥లు.

ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్, తణుకు బ్రాంచ్, తణుకు నందు తనఖా ఋణాన్ని పొందిన పైన పేర్కొన్న ఋణగ్రహీత మరియు వారియొక్క చట్టరీత్యా వారసులు తీసుకున్న ఋణ సదుపాయములు తిరిగి చెల్లించుటలో విఫలమైన కారణం చేత సంబంధిత ఋణగ్రహీతలు యొక్క పేరున ఉన్న ఆస్తులపై తనఖా ద్వారా భద్రపరుస్తున్నాము. పైన పేర్కొన్న ఋణగ్రహీతలు యొక్క తనఖా ఖాతా సక్రమంగా లేని కారణంతో తనఖా మంజూరు యొక్క షరతులు, నిబంధనలకు కట్టుబడి మరియు ఆర్‌బిఐ మార్గదర్శకాల చట్టం క్రింద పైన తెలిపిన తేదీలలో NPAగా నిర్ణేశించాము. SARFAESI Act. 2002 ద్వారా జారీచేయబడిన నోటీసులో ఉన్న చిరునామా అందుబాటులో లేకపోవడం వలన బట్వాడా చేయబడలేదు. డిమాండ్ నోటీసులను తిరస్కరించిన కారణం చేత ఋణగ్రహీతలు మొత్తం ఒప్పంద వడ్డీ రేటు, ఖర్చులు, ఛార్జీలు మొదలైన మొత్తాలు అన్ని భరిస్తూ ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుండి 60 రోజులలోపు చెల్లించవలసి ఉంటుంది. లేనియెడల పైన పేర్కొన్న చట్టం క్రింద బ్యాంక్ బకాయిలను గ్రహిస్తూ చర్య తీసుకోవడానికి దిగువ సంతకందారు నిర్బంధించబడవచ్చు.

తేది: 20-02-2026 సం/- **అధీకృత అధికారి**
ప్రదేశం: తణుకు **ది ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్**

ప్రకటన

మహారాజశ్రీ తణుకు సివిల్ జడ్జ్ (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
EP NO: 20/2023 OS NO: 105/2009

బిట్వీన్;
చేవూరి జాలరామయ్య (died) వగైరా ...డి.హెచ్.ఆర్స్ / వాదులు
మరియు
నందంపూడి సత్యనారాయణ ...జె.డి.ఆర్ / ప్రతి వాది

పై నెంబరు దావా లో డిక్రీ బాకీ రికవరీ నిమిత్తం ఈ జె.డి.ఆర్ తాలూకు E.P. schedule దాఖలా ఆస్తి **ది. 13.02.2026** సం.రం. తేదీన ఉదయం గం.10-30 ని. లగాయితు వేలం వేయబడును. కావలసిన వారు పాడుకొనవచ్చును.

వేలం కాబడే ఆస్తి వివరం

A Terraced building along with vacant site in R.S.No.205/2 bearing D.No.8-26 situated at Pekeru Gram Panchayat area, Iragavaram Mandal and Penugonda sub-Registry area, W.G.Dt. is as **bounded by: East:** Site of Kolli Veeranna and Yedla Satti Raju 30.6 Feets, **West:** Site of Karri Subbi Reddy 22 feets, **North:** Site of Dwarampudi Raja Reddy & Karri Subbi Reddy 44 feets, **South:** Road 47 feets. Within the above boundaries an extent of 132.6 Sq.Yards of site along with terraced building therein with all fruit bearing trees, easementary rights and fixtures therein etc.
DHR's value is: Rs.1,70,000/-
Amin Value (test) is: Rs.10,00,000/-
Market Value is: Rs.5,31,900/-
Jdr value is: not mentioned
Upset price fixed by the Hon'ble court: Rs. 4,95,000/-

// BY ORDER //
ఇందుకూరి వెంకట నరసింహరాజు,
డి.హెచ్.ఆర్స్ తరుపు న్యాయవాది,
తణుకు, సెల్: 9948193227

మాతృ భాషే మన గౌరవం

తణుకు, న్యూస్‌టుడే: మాతృ భాషే మన గౌరవం అని తాడినాడ భాస్కరరావు అన్నారు. సాహితీ సామ్రాజ్యం వ్యవస్థాపకుడు భాస్కరరావు అధ్యక్షతన స్థానిక యాపిల్ బీఎస్సీ నర్సింగ్ కళాశాల ప్రాంగణంలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ అనుపోజు దినేష్‌బాబు, ప్రిన్సిపల్ కొత్తపల్లి సౌజీ ప్రసన్న, సువర్ణ జ్యోతి ఎడిటర్ గుమ్మడి ఆంజనేయులను నిర్వాహకులు సత్కరించారు.

★ మాతృభాష మన ఆస్తి, మన గౌరవం అని సినీ, నాటక రంగం కళాకారుడు కోట రామప్రసాద్ అన్నారు. శనివారం స్థానిక ఎస్‌సీఐఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన మాతృభాషా దినోత్సవంలో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయనకు కళాశాల అధ్యాపకులు సత్కరించారు. ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ కె.రవీంద్రబాబు, అధ్యాపకులు పాల్గొన్నారు.

కడకట్ల (తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: నన్నయ వర్సిటీలోని ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ అధికారి కేవీఎస్‌ఎన్ రాజు, ఎస్.ప్రశాంతి ఆధ్వర్యంలో శనివారం మాతృభాషా దినోత్సవం నిర్వహించారు. ముఖ్య అతిథిగా కళాశాల ప్రిన్సిపల్ టి.అశోక్ మాట్లాడారు.

అప్రమత్తంగా వ్యవహరించాలి

అవగాహన కల్పిస్తున్న అధికారులు

తణుకు, న్యూస్‌టుడే: అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు అప్రమత్తంగా వ్యవహరించాలని తణుకు అగ్నిమాపక అధికారి ఎ.అజయ కుమార్ సూచించారు. అగ్ని మాపక శాఖ ఆధ్వర్యంలో శనివారం స్థానిక మాంటేస్సోరీ పాఠశాల, జూనియర్ కళాశాలలో అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. పాఠశాల డైరెక్టర్ అనపర్తి ప్రకాశరావు, హెడ్‌మిస్ట్రెస్ ఎం.లక్ష్మి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎ.జ్ఞానమంజరి, కళాశాల అకడమిక్ డైరెక్టర్ పి.కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

డిపోల మూసివేత నిలుపుదల చేయాలి

తణుకు, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ఆర్టీసీ డిపోల మూసివేత చర్యలు నిలుపుదల చేయాలని స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. శనివారం డిపో ఎదురుగా ఎస్‌డబ్ల్యూఎఫ్ ఆధ్వర్యంలో కార్మికులు ధర్నా నిర్వహించారు. జిల్లా నాయకుడు కామన ముని స్వామి, ఎస్‌డబ్ల్యూఎఫ్ జిల్లా అధ్యక్షుడు టీవీఎస్.మూర్తి, డిపో కార్యదర్శి శ్రీనివాసు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంలో ఆర్టీసీని విలీనం చేస్తే కార్మికులకు మేలు జరుగుతుందని భావించారన్నారు. కానీ మేలు కన్నా కీడు జరుగుతోందన్నారు.

వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: చదువులో వెనుకబడిన విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్